తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజా

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

18 జూలై 2025

సంపుటి : 2

సంచిక : 338

పేజీలు : 8

వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## కెసిఆర్ కుటుంబం

మిగతా 2లో

# కడుపునిండా విషమే

### ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు

న్యూఢిల్లీ,(**తరంగాలు**) కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు

## సచివాలయ పోచమ్మ ఆలయంలో

# ఘనంగా బోనాలు

### ఆకట్టుకున్న ఊరేగింపు..డప్పు విన్యాసాలు



హైదరాబాద్,(**తరంగాలు**) డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది

## కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ


### ఉర్జామంథన్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

న్యూఢిల్లీ,(**తరంగాలు**)
భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరమని మంతరి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు.

మిగతా 2లో



## బలూచి లిబరేషన్ దాడులు



- వరుస ఘటనలతో పాక్ సైన్యం ఉక్కిరిబిక్కిరి
- రెండ్రోజుల్లో 27మంది సైనికుల హతం

వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు



కేందంరమంత్ర బండికి సిట్ నోటీసులు

2లో

## మీ కండక్టర్ ప్రాజెక్టులకు

# త్వరగా అనుమతి

- ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు
- రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు
- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన సిఎం రేవంత్



న్యూఢిల్లీ,(**తరంగాలు**)
తెలంగాణలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. రాష్ట్రంలో అధునాతన సౌకర్యాలు, పరిశోధన కేంద్రాలు ఉన్నందున మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబులతో కలసి ఆయన కేంద్రమంత్రిని కలిసారు. రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులతో ముందంజలో ఉన్నదని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, పెట్టుబడులు పెరగడంతోపాటు-, దేశీయ

- మిగతా 2లో పేజిలో

## రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు

- బిఆర్ఎస్ నేతల ఇళ్లపై దాడులు
- కెటిఆర్‌పై చిల్లర విమర్శలు మానాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



2లో

తరంగాలు
Tharangalu Daily News Paper
శుక్రవారం18-7 -2025

సచివాలయ పోచమ్మ ఆలయంలో

# ఘనంగా బోనాలు





పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.

## బలూచి లిబరేషన్ దాడులు

ఇస్లామాబాద్,జూలై17 బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి సలుపనివ్వడం లేదు. వరుస దాడులతో విరుచుకు పడుతున్నారు. గత రెండ్రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బీఎల్ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటు-చేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను , బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు- బీఎల్ఏ ప్రకటించింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

హైదరాబాద్,జూలై17 ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు. అదేరోజు పీఆర్వో మధు, పీఏ ప్రవీణ్ ల స్టేట్ మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు. గురువారం కేంద్ర మంత్రి నివాసానికి వచ్చిన సిట్ అధికారులు నోటీసులందించారు. కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేశారు. కాగా.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది. తాజా బండి సంజయ్ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయనుంది. గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

## హెచ్‌సిఏ అక్రమాల వెనక కెటిఆర్, కవిత



హైదరాబాద్,జూలై17 హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏలో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్ , ఎమ్మెల్సీ కవిత హస్తముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు టీసీఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొందరు అక్రమార్కులు కూడా ఉన్నారని.. వారిపైనా విచారణ జరిపించాలని కోరారు. జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలావుంటే ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. తనకు సంబంధం లేని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారంలో తలదూర్చడంతో అధికారులు ఎలక్షన్ రెడ్డిపై వేటు వేశారు. కాగా, హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్‌లో భారీగా నిధుల అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు- హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ జగన్నాథ్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కుమార్, శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ భార్య కవిత మొత్తం ఆరుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

# మీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి



(మొదటి పేజి (తరువాయి)

టెక్నాలజీ రంగానికి తెలంగాణ కీలక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు- హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు- పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. దీంతోపాటు- కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు- చేసి, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానాన్ని పెంచి, హైదరాబాద్‌లో రద్దీ తగ్గిస్తుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు ఉపయోగపడుతుందని వివరించారు. ఇందులో భాగంగా వికారాబాద్ - కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు-), కల్వకుర్తి - మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు-), డోర్నకల్ - గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ.6,512 కోట్లు-), డోర్నకల్ - మిర్యాలగూడ (97 కి.మీ. అంచనా వ్యయం రూ.2,184 కోట్లు-) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గాలు రాష్ట్రంలో అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయ ఎగుమతులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు- ఐటీ- మంత్రి శ్రీధర్ బాబు, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామ సహాయం రఘురామరెడ్డి, సురేశ్ షెట్కార్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ కార్యదర్శి వికాస్ రాజ్, డాక్టర్ గౌరవ్ ఉప్పల్ కూడా ఈ భేటీలో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే విషయంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు దోహదపడతాయని సీఎం అభిప్రాయపడ్డారు.

# కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే

(మొదటి పేజి (తరువాయి)

ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడు తున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటీ రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు

కూటమిపై బురదజల్లడమే

## జగన్ పని

పర్యటించిన హోం మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేసింది. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు పర్యటనలను అడ్డుకున్నది మీరు కదా?.. నా మీద ఎస్సీ ఎస్టీ కేసు పెట్టారు.. అవినీతి, అరాచకానికి మీరు విత్తనం వేశారు.. వివేకా హత్యతో ఆ విత్తనం పెరిగింది.. సినిమా డైలాగు బ్యానర్ లో వేస్తే తప్పుకాదు అంటున్నారు.. మరి, గతంలో పట్టాభి బోస్ డీకే అంటే ఎందుకు అరెస్ట్ చేశారు అని ప్రశ్నించారు. మా కార్యకర్తలకు పునకాలు వచాయి.. అందుకే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని అన్నారు.. బోస్ డీకే కూడా సినిమా డైలాగ్ కదా?.. రప్పా రప్పా అంటూ నరుకూతామంటే కేసులు పెట్టారా అని మంత్రి అనిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మా వాళ్ళు నా మాట వినరు అంటూ బెదిరిస్తున్నారా అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. పేర్ని నాని నోటికి వచ్చినట్లు- మాట్లాడుతున్నారు.. కుటుంబ సభ్యులను కూడా విమర్శిస్తున్నారు.. చీకటిలో వేసెయ్యలా.. చంద్రబాబు ఇంకా ఎంతకాలం బతుకుతాడు అంటున్నాడు.. వైసీపీ వాళ్లు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏం మాట్లాడినా చెల్లుబాటు- అవుతుందని అనుకుంటే ఎలా?.. గత ప్రభుత్వంలో పెట్టిన కేసులపై.. ఇప్పుడు నమోదు అవుతున్న కేసులపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని జగన్ అంటున్నారు.. ఆయన ప్రశాంతి రెడ్డిని ఎలాంటి మాటలు అన్నారో గమనించారా అని అన్నారు.


## రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు

హైదరాబాద్,జూలై17రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి పైన దాడి, నా క్యాంపు కార్యాలయం, పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన, సునీత లక్ష్మారెడ్డి పైన , మర్రి రాజశేఖర్ రెడ్డిపైన దాడి చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు కరువై హత్యలు, ఎక్కువ అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోయింది. చిల్లర మాటలు బంద్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే మా కేటీఆర్‌కు ఏం సంబంధం. ఆ రిపోర్ట్ నీ దగ్గర ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డి ముక్కులో పెట్టు-కో. ఈడీ ఎందుకు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చెయ్యడం లేదు, కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డికి అండగా ఉంటు-న్నాడు. కేంద్రంతో సఖ్యతతో ఉంటానని పేరుకే అంటు-న్నావు, నీ వల్ల రాష్ట్రానికి ఒక్క ఉపయోగం జరగలేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీ-ఆర్ పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే చూపించు లేదంటే కేటీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పు రేవంత్ రెడ్డి. లోకేష్, కేటీఆర్‌ను అర్ధరాత్రి పూట కలిశాడు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. అర్ధరాత్రి పోయి కలిసే అలవాటు- రేవంత్ రెడ్డికే ఉన్నది, మా కేటీఆర్‌కు లేదు. ఈ రాష్ట్రం కోసం, ప్రజల కోసం మేము భయపడం. ఏదో ఒకటి చేసి మా పైన కేసులు పెడితే మేము భయపడతాం అని రేవంత్ రెడ్డి అనుకుంటు-న్నాడు. మా పై తెలంగాణ ఉద్యమంలో 300 పైగా కేసులు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు. మా పైన ఇంటిలిజెన్స్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి నిఘా పెడుతున్నాడు, మాకేం కాదు. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుల ఫోన్లను రోజూ ట్యాప్ చేస్తున్నాడు. మా వెనుక ఇంటలిజెన్స్ వాళ్ళను పెట్టి ఎక్కడ అంటే అక్కడ తిప్పుతున్నారు. మా చుట్టూ నిఘా పెట్టారు. మా అందరి ఫోన్స్ ట్యాప్ అవుతున్నవి.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలి

## టిపిసిసి గీత సెల్ సెక్రటరీ

## రావుల వెంకట రమేష్ గౌడ్



వరంగల్ ప్రతినిధి, జులై తరంగాలు : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాలపురం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్ లో రావుల వెంకట రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి తోఆమోదింపజేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.పంచాయతీరాజ్ చట్టం 2018 లోని 285 సెక్షన్ లో సవరణ చేస్తూ ముసాయిదాను పంపిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నుండి ఆమోదం రాగానే ఆర్డినెన్స్ నోటిఫికేషన్ విడుదల చేసే సన్నాహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి అవసరమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి చారిత్రాత్మకంగా 42శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు ముందుకు వెళ్లడం విప్లవాత్మక నిర్ణయమని ఈ మేరకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# జనగామ జిల్లా కలెక్టర్,డిప్యూటీ కలెక్టర్లకు ఘన సన్మానం


**జిల్లాను ప్రత్యేక స్థానంలో నిలపడం,నిలవడం చాలా గర్వకారణం**

**రీజినల్ ట్రాస్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్**



జనగామ, జులై 17,తరంగాలు: దేశంలో ఉన్న అన్ని జిల్లాలో మన జనగామ జిల్లాని 50 స్థానం లోపు నిలిపిన జనగామ జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ ను రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ శాలువతో సన్మానించి,సత్కరించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అందరి ఆధ్వర్యంలో దేశంలోనే జనగామ జిల్లాని ప్రత్యేక స్థానంలో నిలపడం , నిలవడం చాలా గర్వకారణం అన్నారు. దానికి ఎంతో కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు,జిల్లా అధికార బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విషయం జిల్లా ప్రజలంతా హర్షించదగ్గ విషయం అన్నారు. దీనికి కారణం అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేసి ప్రజా సేవలో నిమగ్నం అయ్యి ప్రజలందరినీ కాపాడుకోవడమే అన్నారు. జిల్లాను తమ కుటుంబాలుగా భావించి ఈ స్థానంలో నిలబెట్టినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ దంపతుల పూజలు



గణపురం, జూలై 17 తరంగాలు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగు ళ్ళ లో గురువారం భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎక్సైజ్ సూపరిం టెండెంట్ వేముల శ్రీనివాస్ రజిని దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఎమ్మెల్యేలు నాగరాజు, రేవూరిలను కలిసిన టిడబ్ల్యూ జేఎఫ్ జిల్లా నూతన కమిటీ

- జర్నలిస్టుల సంక్షేమానికి నావంతు సాయం అందిస్తా
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

- విలువలు పెంపొందించేందుకు జర్నలిస్టులు పాటుపడాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి




వరంగల్ ప్రతినిధి, జులై 17,తరంగాలు : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) వరంగల్ జిల్లా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందించారు. ఈసందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమాజంలో పడిపోతున్న విలువలు కాపాడడానికి జర్నలిస్టులు కృషి చేయాలన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామిదాసు, ఉపాధ్యక్షులు వెల్ది రాజేందర్, కరిమిల్ల దుర్గారావు, సహాయ కార్యదర్శులు బావండ్లపల్లి కిరణ్ కుమార్, రాంపెల్లి శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.


# జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

## ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బుక్యా సురేష్ నాయక్



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై16(తరంగాలు) ఖమ్మం : ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సూర్యాపేట ఎం ఎల్ ఎ జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ రోజు పెద్ద ఎత్తున ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల మంది మేలు కోరే మంచి మనసున్న పొంగులేటి శ్రీనన్న పై జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఇంకోసారి చేస్తే సహించేది లేదని తీవ్ర స్థాయిలో మండిప డ్డారు.శ్రీనన్న అంచలంచెలుగా ఎదుగుతున్నది చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు.శ్రీనన్న చరిష్మా ఏంటో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. నిత్యం ప్రజలతో మమేకమయ్యే శ్రీనన్న పై నిందలు వేయడం హేయమైన చర్య అని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడకపోతే జగీదీశ్వర్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సురేష్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షురాలు హారిక నాయుడు ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధారావత్. రామ్మూర్తి నాయక్,కందుకూరు.వెంకట నారాయణ,అంబటి.సుబ్బారావు,తమ్మినేని.నవీన్,బి అజ్మీరా.అశోక్ నాయక్,బానోత్.కిషోర్ నాయక్, వెంపటి.రవి,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్.కిరణ్ కుమార్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు,ఎ ఎం సి డైరెక్టర్లు,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులను పంపిణి చేసిన ఎమ్మెల్యే కడియం



జఫర్గడ్, జులై 16,(తరంగాలు): మంకేద్రంలోని తహసీల్దార్ కార్యయం ఆవరణంలో నూతన రేషన్ కార్డు ల పంపిణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా , అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్బంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి వన మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న పాలకులు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల సాకారం అయిందని అన్నారు. జనగామ జిల్లాలో 9వేల 700కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 14వేల 780 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని, అలాగే జఫర్ గడ్ మండలంలో 648కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 859 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని తెలిపారు. ఇంకా కొత్త రేషన్ కార్డు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఉచిత సన్న బియ్యం పంపిణి ఒక చరిత్ర అని కొనియాడారు. ప్రతిపక్షాలు కావాలని ప్రభుత్వం పై విమర్శలు చెస్తున్నాయని ఆరోపించారు. చేతకాని వారు, చేయలేనివారు చాలా మాట్లాడుతారని ఏద్దేవా చేశారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన రికార్డ్ కాంగ్రెస్ ప్రభుత్వానిది అని పేర్కొన్నారు. త్వరలోనే నూతన పెన్షన్లు కూడా మంజూరు కాబోతున్నాయని వెల్లడించారు. గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న వాళ్ళు ఎలా కేసుల పాలు అవుతున్నారో ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లావణ్య రెడ్డి, పాక్స్ చైర్మన్ కరుణాకర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య,ఆర్డివో వెంకన్న, డిఎస్ఓ, ఎంఆర్ఓ శంకరయ్య, ఎంపీడీఓ సుమన్, డీటీ అనిల్ బాబు,ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
శుక్రవారం18-7 -2025

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న సింగపురం ఇమ్మానియేల్ రాజ్



జులై 16,(తరంగాలు): స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరా తనయుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ నారగోని పద్మ నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు.ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని
, నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక , జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య , మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్న , మండల ఎంపీటీసీల మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ ,చిల్పూరు మండల బిసి సెల్ అధ్యక్షులు బాలరాజు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగు రామచందర్ , తాటికొండ సంపత్ , నాయకులు సింగపురం ప్రతీష్ , గట్టు రమేష్ (బ్యాంకు) , గట్టు వెంకటేశ్వర్లు , గట్టు మల్లేష్ ,జట్టు రమేష్ , బొల్లు లక్ష్మీ , నారగోని సరిత తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అభిప్రాయ సేకరణ

### పరిశీలించిన కేంద్ర మంత్రిత్వ శాఖ బృందం.



గణపురం జూలై 17 తరంగాలు:

మండలంలోని కొండాపూర్ గణపురం గ్రామాల్లో గురువారం కేంద్ర మంత్రిత్వ శాఖ నుండి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. గణపురం కొండాపూర్ గ్రామాల్లోని మరుగుదొడ్లు. ఇంకుడు గుంతలు. తడి పొడి చెత్తను స్మశాన వాటిక. డంపింగ్ యార్డ్. మార్కెట్ యార్డ్. లను కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వచ్చిన. రేవంత్. రాజు. ఎస్ బి ఎం.జిల్లా అధికారి వెంకటేష్. భాస్కర్ రెడ్డి .లు పరిశీలించారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీల పనితీరు డ్రైనేజీ. తదితర అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విజేందర్. రమేష్. ఇంచార్జ్ ఏ పి ఓ రాజు. టి ఏ లు శ్రావణ్ కుమార్. సంపత్. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి. తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగాతరలిస్తున్న100దూడలను పట్టుకున్న కర్తాల్ పోలీసులు





కడ్తాల్. జులై 17 తరంగాలు ప్రతినిధికర్తాల్ మండల కేంద్రంలో గుట్టు చప్పుడు కాకుండా కంటైనర్ లో సుమారు 100 లేగ దూడలు ఆంధ్ర నుండి హైదరాబాద్ కు తరలిస్తుండగా కడ్తాల్ దగ్గర పట్టుకున్న
భజరంగ్ దళ్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కడ్తాల్ పోలీసులు.పూర్తి వివరాలకు వెళితే కడ్తాల్ దగ్గర శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తులు విజయవాడ నుండి హైదరాబాదుకు కంటైనర్ లారీ లో సుమారు 100 నుంచి 120 లేగ దూడలు తరలిస్తుండగా పక్కా సమాచారం తెలుసుకున్న బీజెవైయం, బజరంగ్దళ్ సభ్యులు కాపుకాసి పట్టుకొని కడ్తాల్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు అదే కంటైనర్ లో అక్కడి నుంచి గోషామహల్, జియాగూడ గోశాలకు తరలించారు.
కంటైనర్ డ్రైవర్ ఫలక్ నుమాకు చెందిన ఎండి జాఫర్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న కడ్తాల్ పోలీసులు.


- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జులై.17, (తరంగాలు)కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో లక్ష్మినగర్,బ్రహ్మగారి తండా,కిష్టాపురం, జమలాపురం,బీసీ కాలనీ,లచ్చరామ్ నాయక్ తండ కాలనీలలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఆదేశాలమేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులతో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ పార్టీలు మరియు రాజకీయాలక తీతంగా పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం అని ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి విడతలో కేసముద్రం పట్టణానికి 88 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మహబూబాబాద్ జిల్లా మెంబర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బలు నాయక్, జల్లంపల్లి శ్రీనివాస్,బాధ్య నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్,ఎండీ ఆయుబ్ ఖాన్,చిం తకుంట్ల యాదగిరి, తెరల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,ఎండీ రషీద్ ఖాన్, ఎండీ తాజోదీన్,అల్లం నిరంజన, బన్నిశెట్టి వెంకటేష్,ఎలందేర్,గొట్టం రమేష్,ముజ్జు షేక్, సుందర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు,మహిళలుతదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేత

- 115మందికి 36లక్షల 65 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేత...
- పేదల కోసం పరితపించే ఏకైక పార్టీ కాంగ్రెస్
- ఎమ్మెల్యే మురళీ నాయక్.






మహబూబాబాద్, ప్రతినిధి, జులై.17, (తరంగాలు)
కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని,పేదల అభివృద్ధి కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు.గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ మాట్లాడుతూ..ప్రజా పాలనలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.18 నెలలోనే ప్రజల మన్ననలు పొందుతూ,కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఎనలేని అభిమానం నెలకొందని అన్నారు.బడుగు,బలహీన వర్గాలు కాంగ్రెస్ అండగా నిలవాలన్నారు.గత 10 ఏండ్ల బీఆర్ఎస్ హయాంలో కేవలం కల్వకుంట్ల కుటుంబం తప్ప ,మరెవ్వరూ కూడా బాగుపడలేదని విమర్శించారు.పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతుందన్నారు.ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు.సీఎం సహాయనిధి పథకం,కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా,సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు.

## మొక్క జొన్న రైతులకు అండగా నిలిచిన జిల్లా ఎస్పీ.గైక్వాడ్ వైభవ్ రఘునాథ్.



నాగర్ కర్నూల్,జులై.17తరంగాలు ప్రతినిధి . నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని నందివడ్డేమాన్, ఖానాపూర్, నల్లవెల్లి గ్రామాలకు చెందిన దాదాపుగా 56 మంది రైతుల సంబంధించి రూ.కోటి విలువైన మొక్కజొన్నను ఆంజనేయులు కొనుగోలుచేశాడు.ఆంజనేయులు రైతులకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుండడంతో బాధిత రైతులందరూ కలిసి రెండు నెలల క్రితం జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. జిల్లా ఎస్పీ రైతులకు సత్వరన్యాయం చేయాలనిసి.సి.ఎస్.సి.ఐ. శంకర్ మరియు నాగర్ కర్నూల్ సీ.ఐ. కనకయ్యని ఆదేశించారు.ఈ మేరకు 2 నేలలు శ్రమించిఆంజనేయులు నుంచి రూ 60 లక్షల వరకు వసూలు చేసి బుధవారం రైతులకు అందజేశారు. రైతులకు న్యాయం చేసినందుకు రైతులందరూ ఎస్పీ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.రైతులు తమ పంటలను గుర్తింపు లేని వ్యక్తులకు విక్రయించొద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని అమ్మకాలు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ యొక్క విషయంలోచాకచక్యంగాపనిచేసినటువంటి సీ.ఐ.శంకర్, సి.ఐ.కనకయ్య మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మరమ్మతు పనులు



జఫర్గడ్ ప్రతినిధి, జులై 16,(తరంగాలు): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు కావలసిన వసతుల ఏర్పాటు,కళాశాలలో చిన్న చిన్న రిపేర్లు విద్యుత్ కు సంబంధించి ఫ్యాన్లు, లైట్లు ఆర్. ఓ వాటర్ ప్లాంట్ రిపేర్, తరగతి గదులలో కుంగిన బండలు పునర్నిర్మాణానికి అదేవిధంగా విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండడానికి ఆటలు ముఖ్యమని దానికి అవసరమైన ఆటల పరికరాలు కొనడానికి ప్రభుత్వము నిధులు మంజూరు చేసింది. ఈ నిధులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా వసతుల ఏర్పాటు పనులు త్వరలో ప్రారంభించనున్నారని ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మున్సిపాలిటీ పరిధిలో ఫాగింగ్ చేపట్టాలి



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జూలై.17, (తరంగాలు)మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలలో దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు.గురువారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ని మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్ కు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మెమో రండం ఇవ్వనైనది.ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ వర్షాకాల సీజన్ నేపథ్యంలో విలీన గ్రామాలలో దోమలు స్వేరా విహారం చేస్తున్నాయన్నారు.దీంతో పగలైనా రాత్రి అయినా కంటిమీద కునుకు లేకుండా పోతుందన్నారు.దోమల వలన ప్రజలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి తక్షణమే దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని,సైడ్ కాలువలలో ఆయిల్ బాల్స్ వేయించాలని,పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జన్ను రాజేందర్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం రేంజ్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జులై. 17, (తరంగాలు)తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ కేసముద్రం రేంజ్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం కోమటిపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు డివిజనల్ మేనేజర్ ఎం.మాధవి, కేసముద్రం రేంజ్ ఇన్చార్జి ప్లాంటేషన్ మేనేజర్ డి.రాకేష్, అసిస్టెంట్ మేనేజర్ పి.శ్రీనివాస రావు, సూపర్వైజర్ జె.శ్రీనివాస్,వాచర్లు సమ్మయ్య,భిక్షం,సోమని, నరేష్ తదితరులు హాజరగా అతిథులుగా కూరెల్లి సతీష్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ యాకయ్య,హెడ్ మాస్టర్ కోటేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మండ్లపై సమీక్ష సమావేశం



మహబూబాబాద్,ప్రతినిధి, జులై. 17, (తరంగాలు)గురువారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాలులో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో,జడ్పీ సీఈవో పురుషోత్తం, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్,జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వేగం పెంచాలని ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇప్పటికే మంజూరు అయిన లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి నిర్మాణం దశలవారీగా బిల్లులు మంజూరు చేయుటకు సంబంధిత సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను తనిఖీ చేయాలని అవసరం ఉన్నచోట తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.స్వయం సహాయక బృందాలలో ఉన్న మహిళల ఇందిరమ్మ లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల ద్వారా ఇంటి నిర్మాణానికి సహకరించాలని సూచించారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినఈ పథకంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలి

: వైద్యాధికారి డాక్టర్ సరోజ




చెన్నారావుపేట జులై 17 (తరంగాలు)వర్షాకాలంలో సంభవించే అంటువ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని అన్నారు. రోజూ కాచి వాడపోసిన తాగు నీటిని తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాల చుట్టూ నీరు నిలువ లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా పేబ్యాక్ సొసైటీ

**● నిరంతరంగా పే బ్యాక్ సొసైటీ సేవలు...లి విద్యార్థులకు సన్మానం**

**● పేద విద్యార్థులకు భీమ్ మిషన్ ఆఫ్ ఐడియాలజీ చేయూత**

**● మాలమహానాడు జాక్ రాష్ట్ర కన్వీనర్ దామల సర్వయ్య**



ఖమ్మం/ టౌన్/ టి ఎన్ జి ఓస్ కేంద్ర సంఘంలో కార్యదర్శి గా ఎన్నికైన జమ్మి జయపాల్ విజయకుమార్తోపాటు

లిఐ ఐ టి మద్రాస్ లో ప్రతిభ కనబరచిన విద్యార్దులకు ఆర్థిక చేయుతనందించి సన్మానించిన పే బ్యాక్ సొసైటీ...భీమ్ మిషన్ .

ఖమ్మంలోని టి ఎన్ జీ ఓస్ ఫంక్షన్ హాల్లో పే బ్యాక్ సొసైటీ అత్యవసర సమావేశం జరిగింది. దీనికి ముఖ్యతిదిగా ఎస్ సి కార్పొరేషన్ రిటైర్డ్ ఈడీ దామళ్ళ సరవయ్య పాల్గొన్నారు. .

ఈ సందర్బంగా పే బ్యాక్ సొసైటీ జిల్లాలో నిర్వహిస్తున్న సేవలను కొనియాడారు. పేద, ఆర్థిక స్థోమత లేని ఎంపిక చేసిన కుటుంబాలకు చేయుతనందించాలని లక్ష్యంతో పనిచేయడం అభినందనీయం అన్నారు. వ్యవస్థలో పేదలకు సహాయం చేయాలానే సుగుణాన్ని అలవార్చుకోవాలని కోరారు. సొసైటీ నాయకులు జంగం లక్ష్మణ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యకమంలో టి ఎన్ జి ఓస్ కేంద్ర కార్యావర్గంలో కార్యదర్శి గా ఎన్నికైన జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్ తో పాటు ఐ.ఐ.టి లో ర్యాంక్ సాధించిన లింగాల ఆదర్శ్, పెరుమాళ్లపల్లి సుమాంజలి విద్యార్థులను సత్కరించి, నిరుపేద విద్యార్థిని సుమాంజలి కి 25,000/-, లింగాల ఆదర్శ్ కు 10,000/- మొత్తం 35,000 రూపాయల నగదును పే బ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో వారికి ఆర్థిక సహాయం చేయటం జరిగింది. భీమ్ మిషన్ ఆఫ్ ఐడియాలజీ దామాల సర్వయ్య పదివైల రూపాయలు విద్యార్థులకు అందించారు,అలాగే పే బ్యాక్ సొసైటీ నాయకులు చిలకబత్తిని కనకయ్యలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మద్రాస్ ఐఐటి లో సీటు సంపాదించిన పెరుమాళ్ళ సుమాంజలి, లింగాల ఆదర్శ్ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి తల్లి తండ్రులకు మరియు మనమొచ్చిన సమాజానికి తప్పకుండా సేవలు అందించాలని కోరారు నేడు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సంవత్సరాలుగా సొసైటీ చేస్తున్న సేవలను గుర్తుంచుకొని తిరిగి మరల మీ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ కి పోటీ చేస్తున్న అడ్వకేట్ మర్రి ప్రకాష్, రెంటాల ఆనంద్, అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు లింగాల రవికుమార్, వరదా నర్సింహారావు, పెరుమాళ్ళ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు, దామల్ల సత్యం పప్పుల వేణుగోపాల్, మోతపోతుల బాబురావు, పాగా యోనా, సొసైటీ సభ్యులు మోహన్ రావు, సాయిబాబు, రాములు, విజయ్,గోవింద్, కృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..

**ఇందిరా మహిళాశక్తి సంబురాలు**
**- పాలేరుతో తల్లికీ, కొడుకుకు ఉన్న సంబంధం నాది**
**- ప్రజా ప్రభుత్వంలో అంతా సంక్షేమమే..**
**- మహిళలు ఆర్థికంగా స్థిరపడాలి..**
**- పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు**
**- రూ.5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ**
**- కూసుమంచి బహిరంగసభలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




పాలేరు ఆర్సీ, 17జులై (తరంగాలు) : మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఏ దిశగా దృఢ సంకల్పం తో ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఆవరణలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంతో తల్లికి కొడుకుకి ఉన్న అవినాభావ సంబంధం తనకు ఉందన్నారు. మీ దీవెనలతో 18 నెలల క్రితం ఇక్కడి నుంచి కనీవిని ఎరుగని మెజారిటీ తో నన్ను గెలిపించారన్నారు. రావణాసుర పరిపాలన వద్దు అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టారన్నారు. పేదోడికి భరోసా ఇవ్వడంలో ఆనాటి ప్రభుత్వం విఫలమైందని, కానీ పేదవాడి పక్షపాతిగా ఈ 18 నెలల నుంచి ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. పేదవాడి పక్షపాతిగా ఎలా నడుచుకుంటున్నమో చెప్పడానికే రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం బెల్ట్ షాపులు పెట్టి ప్రోత్సహిస్తే, మీరు ఎంచుకున్న ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులను ఇచ్చిందని మంత్రి అన్నారు. రెండు రోజుల క్రితమే రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తిలో ప్రారంభించుకున్నామన్నారు. 5 లక్షల 65 వేల కొత్త రేషన్ కార్డులను ఈ ప్రభుత్వం ఇస్తుందని, 16 లక్షల మంది పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం పదేళ్ళలో 90 వేల ఇండ్లు మంజూరు చేసి, 60 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసిందని, మిగతా 30 వేలు మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. అంటే సగటున గడిచిన పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం హయంలో ఏడాదికి కేవలం 6 వేల ఇళ్లు మాత్రమే పేదలకు ఇచ్చారన్నారు. ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదటి విడతలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాబోవు మూడు విడతల్లోనూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ కూడా ఇల్లు రాలేదని ఆభద్రతకు లోను కావొద్దన్నారు. పాలేరు నా ఇల్లు ప్రతీ ఒకరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని మంత్రి అన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా పేదవాడు ఐతే చాలు ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలను అందించే బాధ్యత తనదని తెలిపారు. గత ప్రభుత్వం రైతుని రాజు చేస్తామని చెప్పి పదేళ్లలో కేవలం రూ.17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లోనే 20 వేల కోట్లకు పైగా రైతు రుణమాఫీ చేసి చూపిందన్నారు. రైతు భరోసా ను ఎకరాకు 10 వేల నుండి 12 వేలకు పెంచి, 9 రోజుల్లోనే 9 వేల కోట్లను రైతు ఖాతాల్లో జమ చేసిందన్నారు. సన్నాలకు మద్దతు ధర తోపాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతును రాజు చేసింది.నిరుద్యోగ యువతకు అన్న మాట ప్రకారం 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని, కేవలం రెండేళ్ల లోనే లక్ష ఉద్యోగాలు ఇస్తామని, ఇలా దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం, చివరికి కేంద్ర ప్రభుత్వం కూడా ఇవ్వలేదని మంత్రి తెలిపారు.హాస్టల్ లలో మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచి, పిల్లలకు మంచి ఆహారం అందిస్తున్నామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు మన ప్రభుత్వం పెంచిందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఆర్టీసీ అద్దె బస్సుల బాధ్యత నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇవ్వాలన్నదే మన ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. మహిళా సంఘాల నుంచే ఆడబిడ్డలు ఇందిరమ్మ ఇళ్లు కట్టు కోవడానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గంలోని 4585 మహిళా సంఘాలకు 5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. గత సంవత్సరం మొదలైన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అంచెలంచెలుగా ఎదిగి, ఎన్నో విజయాలు సాధించిందన్నారు. అద్దె ఆర్టీసీ బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, స్త్రీ టీ, షీ రాక్స్ కేంద్రాలు ఎన్నో ఏర్పాటయి, మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి, ఆర్థిక సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. రుణాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ 14 జూలై న సీఎం తుంగతుర్తి లో ప్రారంభించారన్నారు. జిల్లాలో 19 వేల 400 పై చిలుకు కొత్త కార్డులు ఇస్తున్నామన్నారు. కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమ గురుకులాల్లోనూ పిల్లలకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 62 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 56 మంది సభ్యులకు గాను రూ. 44.90 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద బీమా కింద 5 గురు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 50 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డీఎం సివిల్ సప్లయీస్ శ్రీలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పీఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపులో చోరీ ఇద్దరు దొంగల అరెస్టు



నల్లబెల్లి, జులై 17, తరంగాలు:
దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై గోవర్ధన్ తెలిపారు. ఎస్సై వివరాలు ప్రకారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీ సోమవారం రోజున అర్ధరాత్రి మండల కేంద్రంలోని తిరుమల వైన్ షాప్ లో చోరీ జరిగినట్లు షాప్ యజమాని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇద్దరు కలిసి తిరుమల వైన్స్ వెంటిలేటర్ ను పగలగొట్టి ప్రశాంత్ అనే వ్యక్తి లోపలికి వెళ్లి క్యాష్ కౌంటర్ లో ఉన్న డబ్బులు దొంగలించాడు బయట కాపలాగా సాయికుమార్ అనే వ్యక్తి ఉన్నాడు .గురువారం శనిగరంలో తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి ఇద్దరు వ్యక్తులు ప్రశాంత్, సాయికుమార్ లు పారిపోతుండగా పట్టుకొని విచారించగా బ్రాందీ షాప్ లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వారి వద్ద నుండి 19800 ల రూపాయలు జప్తు చేసి వారిని జ్యూడిషల్ కస్టడికి తరలించినట్లు తెలిపారు.

## జనవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




నర్సింహుల పేట జులై 17 తరంగాలు
నర్సింహుల పేట మండలంలోని జయపురం గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తొర్రూరు మెడికేర్ హాస్పిటల్ సౌజన్యంతో, డాక్టర్ కోట నరేష్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన వికాస మెయిన్ కోఆర్డినేటర్ సుకన్య గుగ్గిళ్ళ స్వర్ణలత మాట్లాడుతూ.. ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని, వారికి అవగాహన కల్పించేందుకు తరచూ జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. జన వికాస ఆధ్వర్యంలో తెలంగాణలోని 14 సెంటర్లలో 200 హెల్త్ క్యాంపులను చదవడం జరుగుతుందని అన్నారు.జన వికాస స్వచ్ఛంద సంస్థ గ్రామాల్లో కొనసాగిస్తున్న సేవాకార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిహెచ్సి డాక్టర్ వెంకటేశ్వర్లు, కారోబార్ శేఖర్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్, జన వికాస ప్రతినిధులు ఉపేంద్ర,మంగమ్మ, సోమయ్య,వైద్య సిబ్బంది కిరణ్, రాము రాధాకృష్ణ, శ్రీకాంత్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి



తరంగాలు, ఆలేరు ఆర్సీ, జూలై 17:యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామానికీ చెందిన పోతగాని వినోదా సాయిలు గౌడ్ కుమారుడు పోతగాని మధు గౌడ్ లా నిశ్చితార్థ వేడుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పియస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి, ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో బస్సు నడిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



తరంగాలు, ఆలేరు ఆర్సీ, జూలై 17: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బైపాస్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బస్సు నడిపారు.ఆలేరు మండలంలో పలు గ్రామ ప్రజల కోరిక మేరకు కూకట్ పల్లి డిపోకు చెందిన ఆర్ టి సి బస్ ను జగద్గిరిగుట్ట నుండి ఆలేరు, బహుద్దూర్ పేట, మంతపురి, దిలావర్ పూర్, ఇక్కుర్తి, శర్బనాపురం, మటూర్, అమ్మనబోల్, గోలనుకొండ మీదుగా జీడికల్ వరకు ఏర్పాటు చేశారు. దీంతో బస్సు నడిపి ఆ రూట్ లో సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేహార్ హరి,సీఐ శ్రీలత, ఎడిసి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం అందించాలి

- మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్
- ప్రభుత్వ దవాఖాన పై ఎమ్మెల్యే మురళీ నాయక్ నజర్...
- దవాఖాన కు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలి..
- సిజేరియన్ ప్రోత్సహించవద్దు..
- పాయిజన్ కేసులకు ప్రత్యేక వసతులతో త్వరలో వైద్య సేవలు .
- ఎమ్మెల్యే మురళీ నాయక్...



మహబూబాబాద్, ప్రతినిధి, జులై. 17, ( తరంగాలు)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ దవాఖానను ఎమ్మెల్యే మురళీ నాయక్, ఆకస్మికంగా పర్యటించారు.వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడే వారి దగ్గరికి వెళ్లి,వారి సమస్యలు అడిగి తెలుసుకుని,పరామర్శించారు. హాస్పిటల్ లో వైద్య సేవల పై ఆరా..!తీశారు మెడలో స్టేతస్కోప్ వేసి పలువురి కి వైద్య సేవలు అందించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ల తో రివ్యూ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు..పేద,మధ్య తరగతి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.త్వరలో పాయిజన్ కేసులకు అధునాతన వైద్యం సేవలు అందించేందుకు స్పెషల్ డయాలసిస్ వార్డు ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాగా నెలకు ఒక్కసారి ప్రభుత్వ దవాఖాన ను ఎమ్మెల్యే సందర్శించడం పట్ల సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లోసూపరింటెండెంట్గా నాథుల.శ్రీనివాస్,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.వెంకట్ లకావత్, డా.జగదీశ్వర్, డాక్టర్లు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై 15 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక




తరంగాలు,ఆలేరు ఆర్సీ, జూలై 17:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024 మార్చి నెల మొదటి తేదీ నుంచి 2025 ఏప్రిల్ చివరి తేదీ వరకు మొత్తం ఖర్చు 4 కోట్ల 32 లక్షల రూపాయలకు తనిఖీ నిర్వహించడం జరిగింది. అందుకుగాను15004 రూపాయలకు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అందులో కూలీలా వేతనాలు మరియు మెటీరియల్ ఖర్చులతో కలిసి కూలీలా వేతనాలకు సంబంధించి అందినవా, పనులకు సంబంధించిన వివరాలను పనిప్రదేశానికీ వెళ్లి పనులను కొలతలు వేసి ఉపాధి సిబ్బంది నిర్వహించిన ఎంబిలో నమోదు చేసిన దానికి ప్రత్యేకంగా చూసి కొలతలు వేసింది సరిపోయిందా లేదా అని సరిచూడటం జరుగుతుంది. తేడాలు, సమస్యలు కూలీలా నుంచి వచ్చిన గ్రామ సభలో పరిష్కరించుకోవాలి అలా కాకుండా ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావేదికలో ప్రిసైడింగ్ అధికారికీ సరైన ఆధారాలను చూపించి పరిష్కరించుకోవడం జరుగుతుంది. కానీచో పై ఆధికారులు తీసుకునే చర్యలకు కట్టుబడి ఉండాలి.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీఓ గుర్రం సురేష్ , జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి , ఎంపిడిఓ జె రాములు నాయక్,విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, ఎస్ఆర్పీ నర్సయ్య, ఏపీఓ బి రమేష్, ఈసీ ఎస్ శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు,డిఆర్పీలు, వివిఎస్ఎలు, ఉపాధి హామీ ఏఫ్ఏలు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్య

తిరుపతి,జూలై17జిల్లాలో ఘోర విషాద ఘటన వెలుగు చూసింది. ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం మద్దినాయనపల్లి పంచాయతీ పెద్ద హరిజనవాడలో ఓ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబసభ్యులు నలుగురు ఒకేసారి బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. వారంతా బావిలోకి దూకడాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.
అయితే అప్పటికే నలుగురిలో ముగ్గురు మృత్యువాత పడ్డారు. తల్లి హేమలత, చిన్న పాప తేజశ్రీ మృతదేహాలను బయటకు తెచ్చారు స్థానికులు. తండ్రి గిరి కొనఊపిరితో ఉండగా 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. పెద్ద కూతురు తనుశ్రీ మృతదేహం కోసం గాలిస్తున్నారు. ఈ ఆత్మహత్యకు ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పాకాల పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కూరగాయల బతుకమ్మతో స్వాగతం

ములుగు,జూలై17ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో గురువారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి వేడుకలలో భాగంగా మహిళా సంఘాల సభ్యులు మంత్రి సీతక్కకు స్వాగతం పలికేందుకు వినూత్నంగా కూరగాయలతో బతుకమ్మలను పేర్చారు.

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

**- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి**

**-ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు**

**-సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ**

హైదరాబాద్,జూలై17 పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు.

ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.




## టెక్ మహీంద్రా లాభం రూ.1,140 కోట్లు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికం (క్యూ1)లో టెక్ మహీంద్రా ఏకీకృత నికర లాభం రూ.1,140.60 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఇదే కాలానికి ఆర్జించిన రూ.851.5 కోట్ల లాభంతో పోలిస్తే దాదాపు 34 శాతం వృద్ధి కనబరిచింది. ఈ క్యూ1లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 2.7 శాతం వృద్ధి చెంది రూ.13,351.2 కోట్లకు పెరిగింది. మార్చితో ముగిసిన త్రైమాసికంతో పోలిస్తే మాత్రం కంపెనీ లాభం 2.2 శాతం, ఆదాయం 0.2 శాతం తగ్గింది. అస్థిర వాతావరణంలో కంపెనీ ప్రణాళికలకు అనుగుణమైన పురోగతిని జూన్ త్రైమాసిక పనితీరు ప్రతిబింబిస్తోందని టెక్ మహీంద్రా సీఈఓ, ఎండీ మోహిత్ జోషి అన్నారు. మరిన్ని ముఖ్యాంశాలు..




## ఇక గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లకు దేశీయ కమోడిటీ ఎక్ఛేంజ్ రేట్లే ప్రామాణికం

న్యూఢిల్లీ: బంగారం, వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (ఈటీఎఫ్) ద్వారా మ్యూచువల్ ఫండ్స్ కలిగి ఉన్న భౌతిక బంగారం, వెండి విలువ లెక్కింపు విధానాన్ని పునఃసమీక్షించాలని మార్కెట్ నియంత్రణ మండలి సెబీ యోచిస్తోంది. ఇందుకోసం మ్యూచువల్ ఫండ్ కంపెనీలు దేశీయ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లు ప్రకటించే స్పాట్ ధరలను ప్రామాణికంగా తీసుకోవాలని సెబీ ప్రతిపాదించింది. ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్.. లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ (ఎల్ఎంబీఏ) ధరలను ప్రామాణికంగా తీసుకుంటున్నాయని బుధవారం విడుదల చేసిన చర్చాపత్రంలో నియంత్రణ సంస్థ పేర్కొంది. గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌ల్లో మరింత స్థిరత్వంతో పాటు దేశీయ మార్కెట్ ధరలతో వీటిని అనుసంధానించేందుకు సెబీ తాజా ప్రతిపాదన దోహదపడనుంది. అంతేకాదు, దేశీయంగా ఒకే ప్రామాణిక ధరను




ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంచే స్పాట్ ధరను నిర్ణయించేందుకు సమగ్ర పోలింగ్ విధానాన్ని కూడా రూపొందించాలని ఆలోచిస్తోంది. తాజా ప్రతిపాదనలపై ఆగస్టు 9లోగా అభిప్రాయాలు తెలపాలని సెబీ ప్రజలను కోరింది.

## పదవీ విరమణ వరకు అక్కర్లేదు..

### మీ పీఎఫ్ మొత్తం ఒకేసారి తీసుకునే ఛాన్స్




ప్రతి నెల జీతం పొందే ఉద్యోగులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ఎందుకంటే ఇకపై ప్రావిడెంట్ ఫండ్ పొదుపులను ఉపసంహరించడానికి పదవీ విరమణ లేదా ఉద్యోగం కోల్పోయే వరకు ఎదురుచూడాల్సిన అవసరం లేదు. పీఎఫ్ చందా దారులు ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి తమ మొత్తం కార్పస్‌ను లేదా దానిలో కొంత భాగాన్ని ఉపసంహరించుకునే అవకాశం పొందవచ్చు. ఈ మార్పు ఉద్యోగులకు తమ ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సౌలభ్యాన్ని అందిస్తుంది.

పూర్తి నిధులను..

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఉపసంహరణ నిబంధనలను సులభతరం చేయడానికి సిద్ధం చేసిన ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ ప్రతిపాదన ఆమోదం పొందితే మరికొన్ని రోజుల్లో అమల్లోకి రానుంది. ప్రస్తుతం పీఎఫ్ సభ్యులు తమ పూర్తి నిధులను ఉపసంహరించుకోవడానికి కొన్ని నిర్దిష్ట పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వీటిలో సాధారణంగా 58 సంవత్సరాల వయస్సులో రిటైర్మెంట్ తర్వాత లేదా రెండు నెలల కంటే ఎక్కువ కాలం నిరుద్యోగం ఉంటే, కొన్ని నిర్దిష్ట అవసరాల కోసం మాత్రమే అనుమతించబడేది.

## రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో వీటిని తినండి..



ప్రస్తుత తరుణంలో చాలా మంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆరోగ్యకరమైన ఆహారాలను తింటున్నారు. వ్యాయామం కూడా చేస్తున్నారు. అయితే గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం లేదు. దీంతో ఎన్ని వ్యాయామాలు చేసినా, పౌష్టికాహారం తీసుకున్నా కొందరు సడెన్ గా హార్ట్ ఎటాక్ బారిన పడుతున్నారు. ప్రాణాలను కోల్పోతున్నారు. కనుక గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ అందుకు తగిన ఆహారం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యాన్ని రక్షించే ఆహారాలు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో ఓట్స్ చాలా ప్రధానమైనవని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతున్నారు. ఓట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని, ముఖ్యంగా గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చని వారు సూచిస్తున్నారు.

పోషకాలు అధికం..

ఓట్స్‌ను రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తీసుకోవాల్సి ఉంటుంది. వీటిని ఉప్మాలా తయారు చేసి తినవచ్చు. లేదా పాలు కలిపి తినవచ్చు. ఓట్స్ ఎంతో రుచిగా ఉంటాయి. ఓట్స్‌తోపాటు పండ్లను కూడా కలిపి తినవచ్చు. 100 గ్రాముల ఓట్స్‌ను తింటే సుమారుగా 390 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 68 గ్రాములు, ఫైబర్ 11 గ్రాములు, ప్రోటీన్లు 17 గ్రాములు, కొవ్వులు 7 గ్రాములు లభిస్తాయి. ఓట్స్‌లో అనేక రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు బి1, బి3, బి5, బి6, బి9లతోపాటు విటమిన్ ఇ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. కనుక ఓట్స్‌ను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. శరీరానికి పోషణ లభిస్తుంది. ఓట్స్‌లో మాంగనీస్, ఫాస్ఫరస్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, జింక్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా చూస్తాయి. శరీర మెటబాలిజం ప్రక్రియను మెరుగు పరుస్తాయి. జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేలా సహాయం చేస్తాయి.


హార్ట్ ఎటాక్ రాకుండా..

ఓట్స్‌ను తినడం వల్ల వాటిల్లో ఉండే బీటా గ్లూకాన్ అనే సాల్యుబుల్ ఫైబర్ మన శరీరంలో ఉండే కొలెస్ట్రాల్‌కు అతుక్కుని దాన్ని బయటకు పంపిస్తుంది . దీని వల్ల రక్త నాళాల్లో ఉండే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఫలితంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఓట్స్ ఎంతగానో సహాయం చేస్తాయి.

## రోజూ గుప్పెడు నలుపు రంగు కిస్మిస్‌లను నీటిలో నానబెట్టి తినాలి.. ఎందుకంటే..?



కిస్మిస్‌లు.. వీటినే ఎండు ద్రాక్ష అని కూడా అంటారు. ద్రాక్షలను ఎండబెట్టి వీటిని తయారు చేస్తారు. కిస్మిస్‌లను ఎక్కువగా తీపి వంటకాల్లో వేస్తుంటారు. అయితే కిస్మిస్‌లలో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో నలుపు రంగు కిస్మిస్‌లు కూడా ఒకటి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పోషకాలు అధికంగా ఉంటాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చు. ఈ కిస్మిస్‌లను 100 గ్రాముల మోతాదులో తింటే సుమారుగా 300 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 80 గ్రాములు, ఫైబర్ 7 గ్రాములు, ప్రోటీన్లు 3 గ్రాములు లభిస్తాయి. కొవ్వులు అసలే ఉండవు. విటమిన్లు బి1, బి2, బి3, బి6, బి9లతోపాటు విటమిన్ సి అధికంగా లభిస్తుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఐరన్, పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, బోరాన్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.



రక్తహీనత సమస్యకు..

నలుపు రంగు కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. హిమోగ్లోబిన్ తయారవుతుంది. ఈ కిస్మిస్‌లలో ఉండే విటమిన్ సి వల్ల శరీరం ఐరన్‌ను మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. అలాగే కాపర్ కూడా లభిస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. రక్తం తయారవుతుంది. రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది.

ఎముకల ఆరోగ్యానికి..

నలుపు రంగు కిస్మిస్‌లలో క్యాల్షియం, బోరాన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే క్యాల్షియంను శరీరం మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. దీంతో ఎముకలు బలంగా తయారవుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. మెనోపాజ్ దాటిన మహిళల్లో ఎముకలు బలహీనంగా మారకుండా ఉంటాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఉండే రెస్వెరెట్రాల్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

రోగ నిరోధక వ్యవస్థకు..

నలుపు రంగు కిస్మిస్‌లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక వీటిని తింటే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. ఈ కిస్మిస్‌లలో ఉండే పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీంతో తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. ఈ కిస్మిస్‌లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు తగ్గుతాయి. ఇలా నలుపు రంగు కిస్మిస్‌లను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక వీటిని రోజూ నీటిలో నానబెట్టి తింటే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# ఆస్కార్ లెవల్లో మహేశ్ మూవీకి ప్లాన్



దర్శకధీరుడు రాజమౌళి ఏం చేసినా భారీ ప్లాన్ తోనే చేస్తాడు. ఇప్పుడు మహేశ్ బాబుతో తీస్తున్న ఎస్ ఎస్ ఎంబీ29 సినిమా కోసం భారీ ప్లాన్ చేస్తున్నాడంట. ఆస్కార్ అవార్డు కోసం రాజమౌళి బిగ్ స్కెచ్ వేస్తున్నట్టు- తెలుస్తోంది. ఆల్రెడీ త్రిబుల్ ఆర్ మూవీతో ఒకటి తీసుకొచ్చాడు. ఇప్పుడు ఇంకోదానిపై కన్నేసినట్టు తెలుస్తోంది. అయితే తెలుగు నిర్మాణ సంస్థలతో మూవీ చేస్తే ప్రతిసారి ఫారిన్ కేటగిరీలో నామినేషన్స్ వేయాల్సి వస్తోంది. అప్పుడు ఆస్కార్ అవార్డుల అవకాశాలు బాగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం మహేశ్ తో చేస్తున్న మూవీని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీద డాక్టర్ కెఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. తెలుగు బ్యానర్ మీద కాకుండా హాలీవుడ్ బ్యానర్ ను మెయిన్ నిర్మాణ సంస్థగా చూపించేందుకు రాజమౌళి ప్రయత్నిస్తున్నారంట. అందుకోసం హాలీవుడ్ కు చెందిన నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నట్టు- తెలుస్తోంది. హాలీవుడ్ నిర్మాణ సంస్థను మొదటి ప్రొడ్యూసర్ గా చూపించి కేఎల్ నారాయణను రెండో సంస్థగా చూపించవచ్చు. అలా చేస్తే మూవీ హాలీవుడ్ కోటాలో నేరుగా ఆస్కార్ అవార్డుకు నామినేట్ చేయొచ్చు. అప్పుడు ఎక్కువ విభాగాల్లో ఆస్కార్ కు నామినేషన్స్ వేయొచ్చు. కాకపోతే మూవీ షూట్ ను డైరెక్ట్ గా ఇంగ్లిష్ లో చేయాలి. అదేమంత పెద్ద కష్టం కాకపోయినా.. కొంత బడ్జెట్ పెరుగుతుంది. ఆ లెక్కలు అన్నీ కార్తికేయ చూసుకుంటున్నట్టు- తెలుస్తోంది. అన్నీ కుదిరితే త్వరలోనే దీనిపై అనౌన్స్ మెంట్ వస్తుంది.

# మోనికా పాట కోసం బాగా కష్టపడ్డా


**పూజాహెగ్డే**



రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు నటి పూజా హెగ్డే. మోనికా బెల్లూచి అంటూ సాగే ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పూజాహెగ్డే, సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌కు సినీప్రియులు ఫిదా అయ్యారు. ఈ పాటకు వస్తోన్న ఆదరణను ఉద్దేశించి తాజాగా పూజాహెగ్డే ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీనిని ఆదరించిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. కాలు బెణికినప్పటికీ పాట కోసం వర్క్ చేసినట్లు- ఆమె చెప్పారు. మోనికాపై మీరు చూపిస్తోన్న ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నా కెరీర్‌లో ఎంతగానో శ్రమించిన పాట ఇది. విపరీతమైన వేడి, ఎండ, దుమ్ము. కాలు బెణికిన తర్వాత నేను చేసిన తొలి సాంగ్ అయినప్పటికీ ఇవేమీ స్క్రీన్‌పై కనిపించకుండా కేవలం గ్లామరస్‌గా ప్రేక్షకులను అలరించేందుకు శ్రమించా. మోనికా కోసం నా బెస్ట్ ఇచ్చా. థియేటర్లలో చూసినప్పుడు ఇది తప్పకుండా అద్భుతంగా ఉంటుంది. నేను మీకు మాటిస్తున్నా. మీరంతా డ్యాన్స్ చేస్తారు. ఈ టాస్క్‌లో నాకు సపోర్ట్‌గా నిలిచిన డ్యాన్సర్లకు థాంక్యూ అని ఆమె చెప్పుకొచ్చారు. అంతేకాకుండా మహాశివరాత్రి నాడు ఈ పాట షూట్ చేసినట్లు- ఆమె చెప్పారు. ఆరోజు తాను ఉపవాసం ఉన్నట్లు- తెలిపారు. యాక్షన్ థ్రిల్లర్ మూవీగా 'కూలీ' సిద్ధమవుతోంది. హార్బర్ ఇతివృత్తంగా సాగే కథ ఇది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, శ్రుతిహాసన్ కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల 'మోనికా' పాటను టీమ్ విడుదల చేసింది. ఇప్పటివరకూ ఈ పాట తెలుగు, తమిళం, హిందీలో 21 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌ను అందరూ మెచ్చుకుంటున్నారు.

# ప్రభాస్ ఇంట్లో ఖరీదైన కల్పవృక్షం

సినిమాల విషయం పక్కన పెడితే లైఫ్ స్టైల్ విషయాల్లో ప్రభాస్ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. తాజాగా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన కొత్త ఇంట్లో ఏర్పాటు చేసిన ఒక విలువైన చెట్టుపై ఇప్పుడు అందిరి దీష్టి పడింది. అదే కల్పవృక్షం. ఈ చెట్టు- కోసం ప్రభాస్ ఏకంగా రూ. కోటి వరకు ఖర్చు పెట్టినట్టు- సమాచారం. ఈ విషయం సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారింది. హిందూ పురాణాలలో కల్పవృక్షంకి ఎంతో ప్రాధాన్యత ఉంది. దేవతల వనంలో ఉండే ఈ చెట్టు-, భక్తుల కోరికలు తీర్చే చెట్టు-గా చెప్పబడుతుంది. శాంతి, సంతానం, సంపద లాంటి ఆశయాల కోసం ఈ చెట్టును కొందరు గృహప్రవేశం సమయంలో, పూజ స్థలాల్లో లేదా ప్రత్యేకంగా ఇంటి పెరట్లో ఏర్పాటు చేస్తారు. ఈ చెట్టు వయస్సును బట్టి దాని విలువ నిర్ధారితమవుతుంది. ఇప్పుడు ప్రభాస్ కొనుగోలు చేసిన కల్పవృక్షం వయసు దాదాపు 100 ఏళ్లు. అందుకే దాని ధర ఏకంగా కోటి రూపాయలు దాటిందట. ప్రభాస్ హైదరాబాద్‌లో నిర్మిస్తున్న విలాసవంతమైన కొత్త ఇంటిలో ఈ చెట్టును ప్రత్యేకంగా దిగించి నాటించారట.



# హరిహరవీరమల్లు మూవీకి ఐదేళ్లు

ప్రమోషన్లలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్ననిధి హరిహర వీరమల్లు మూవీ జులై 24న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రమోషన్లు చేస్తోంది. అయితే ఈ సినిమా మొదలై ఐదేళ్లు అవుతోంది. ఇన్నేళ్లుగా మూవీ వాయిదాలు పడుతూనే వచ్చింది. ఇన్నేళ్లు పడుతుందనే విషయం నిధి అగర్వాల్ కు తెలియదు. అందుకే మూవీకి ఒప్పుకుంది. కానీ అనుకోకుండా మూవీ షూటింగ్ కు ఇన్నేళ్లు పట్టింది. అయితే ఈ ఐదేళ్లు నిధి వేరే సినిమాలు కూడా పెద్దగా చేయలేదు. ఎందుకంటే అందుకు నిధి చేసుకున్న వీరమల్లు అగ్రిమెంట్. ఈ అగ్రిమెంట్ ప్రకారం సినిమా అయిపోయేదాకా వేరే మూవీలు ఒప్పుకోవడానికి వీల్లేదు. మరి ఈ ఐదేళ్లు ఫైనాన్షియల్ గా ఎలాంటి ప్రాబ్లమ్ రాలేదా అంటూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు నిధి ఆన్సర్ ఇచ్చింది. ప్రతి నెల నాకు ఒక్క షాప్ ఓపెనింగ్ అయినా వచ్చేది. దాంతో పాటు- యాడ్ ప్రమోషన్లు కూడా వచ్చాయి. అందుకే వాటితో మేనేజ్ చేశాను. ఇన్నేళ్లు ఆలస్యం అయినా ఓ మంచి పాత్రతో వస్తున్నాను అనే మంచి ఫీల్ అయితే ఉంది. అంటూ తెలిపింది నిధి అగర్వాల్.




# బాహుబలిని కట్టప్ప చంపకపోతే.

.సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ బాహుబలి మూవీపై ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ సాగుతోంది. బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' పదేళ్ల కిందట యావత్ భారత్ దేశం ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఎదురు చూసింది. ఒకవేళ 'బాహుబలిని కట్టప్ప చంపకపోతే' అంటూ 'బాహుబలి' టీ-మ్ అడిగిన ప్రశ్నకు రానా సమాధానం ఇచ్చారు. 'అదే జరిగితే, అతని బదులు నేనే చంపేసేవాడిని' అని అన్నారు. దీనిపై ప్రభాస్ స్పందించారు. 'రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన పోస్టర్‌ను పంచుకుంటూ 'దీని కోసం నేను అదే చేయనిచ్చేవాడిని భళ్లా' అని రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఇద్దరి మధ్య జరిగిన చర్చ సామాజిక మాధ్యమాల వేదికగా నవ్వులు పూయిస్తోంది. ప్రభాస్, రానా, అనుష్క, సత్యరాజ్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ యాక్షన్ మూవీ 'బాహుబలి'. రెండు భాగాలుగా వచ్చిన ఈ మూవీ తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచ యవనికపై నిలబెట్టింది. ఇప్పుడు ఈ రెండింటినీ కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే మూవీగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రభాస్, రానాల మధ్య సామాజిక మాధ్యమాల వేదికగా ఆసక్తికర చర్చ నడిచింది. బాహుబలి: ది ఎపిక్' రన్-టైమ్‌పై ప్రస్తుతం చర్చ నడుస్తోంది.

# సోషియో డ్రామాగా వస్తున్న పరదా మూవీ




అనుపమ పరమేశ్వరన్ కీలక పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన చిత్రం 'పరదా'. భిన్నమైన సోషియో డ్రామా కథాంశంతో రూపొందింది. ఆగస్టు 22న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు టీమ్ అధికారికంగా ప్రకటించింది. తాజాగా ఈ సినిమా నుంచి థీమ్ ఆఫ్ పరదా 'యత్ర నార్యస్తు పూజ్యంతే..' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ఈవెంట్‌కు నిర్మాత సురేశ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక మంచి విడుదల తేదీ దొరకడానికి ఆరు నెలలు పట్టింది. అన్ని ఏర్పాట్లు- చేసుకున్న తర్వాత అదేరోజు పెద్ద సినిమా రిలీజ్ అయ్యేది. థియేటర్లు దొరకలేదు. అందుకే ఇంత సమయం పట్టింది. నిజం చెప్పాలంటే.. ఒక అమ్మాయి ప్రధాన పాత్రలో నటించిన సినిమా వస్తుందంటే.. ఎవరూ ముందుకురారు. నిర్మాతలు, ఓటీటీ- సంస్థలు, ఒక్కోసారి ఆడియన్స్ కూడా ప్రోత్సహించడానికి ముందుకురారు. అది ఎంత మంచి సినిమా అయినా అంతే. దాన్ని తప్పు అని నేను అనడం లేదు. అది వాస్తవం. 'పరదా' కారణంగానే ఈ వాస్తవాన్ని తెలుసుకున్నాను. మా సినిమా సంవత్సరం క్రితమే రెడీ అయింది. ఏడాదిగా మా టీమ్ పడిన కష్టం దగ్గర నుంచి చూశాను. ఇది చిన్న సినిమా అని అందరూ చెబుతున్నారు.. కానీ ఇది చాలా మంచి సినిమా. ఎన్నో కమర్షియల్ మూమెంట్స్ ఉంటాయి. 'పరదా'ను థియేటర్‌లలో చూడాలని కోరుకుంటు-న్నాను. ఇప్పటివరకూ మీ సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఇకపై కూడా ఇలానే ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అనుపమ అన్నారు.